PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 48 | బుధవారం 27, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari





విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256


### స్వర్ణాంధ్ర విజన్ - 2047 లక్ష్యాలపై

# సీఎం సమీక్ష

## వ్యవసాయ అనుబంధ రంగాలపై కీలక చర్చ



అమరావతి, మే 26 : ఏపీ నారా చంద్రబాబు నాయుడు ఈరోజు (మంగళవారం) అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా ప్రాథమిక రంగ అభివృద్ధికి సంబంధించిన ఆరు కీలక మిషన్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సీఎస్ సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. వ్యవసాయం, హార్టికల్చర్, ఆక్వాకల్చర్, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల పనితీరు, భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు చర్చించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నమోదవుతున్న వర్షపాతం పరిస్థితులు, సాగునీటి లభ్యత, రైతులకు విత్తనాల పంపిణీ, పంటల ప్రణాళిక వంటి అంశాలపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం, ఉత్పాదకత పెంపు, మార్కెటింగ్ సౌకర్యాల

2 లో



### ఢిల్లీలో 'అప్నాపన్'

# పుస్తకావిష్కరణ

## హాజరైన మంత్రి లోకేశ్

2 లో

ఢిల్లీ, మే 26 : ఢిల్లీలో జరిగిన 'అప్నాపన్ మై ఎక్స్‌పీరియెన్స్ విత్ నరేంద్ర మోదీ' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన ఈ పుస్తకం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తనకు ఉన్న అనుబంధం, అనుభవాల ఆధారంగా రూపొందించారు. భారతీయ



### ఏపీ లిక్కర్ స్కాంలో ఈడీ

# దూకుడు

అమరావతి, మే 26 : రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభ కోణం (లిక్కర్ స్కాం) కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన విచారణను

(మిగతా 2వ పేజీలో)

### సింగరేణిపై కాంగ్రెస్ అక్రమాలు మరిన్ని

# బయటపెడతా

హైదరాబాద్, మే 26 : శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శిం చారు. ఈ స్కాంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సన్నిహి తుడి పాత్ర ఉందని ఆరోపిం చారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం హైదరా



2లో

బాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ

### వెళ్లగొట్టక ముందే

# పారిపోండి..

## బంగ్లా చొరబాటుదారులకు సువేందు వార్నింగ్



కోల్‌కతా, మే 26 : పశ్చిమబెంగాల్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమవలసదారులపై చర్యలను సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్టు

2 లో

### ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో

# మార్పులు

అమరావతి, మే 26 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. వైద్య విద్యా విభాగం డీఎంఈగా డాక్టర్ విష్ణువర్ధన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో పదోన్నతి పొందిన 15 మంది ఏడీఎంఈ లకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించింది. ఇక రాష్ట్రంలోని పలు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో కూడా కొత్త నియామకాలు చేపట్టింది. నలుగురు కొత్త ప్రిన్సిపల్స్‌తో పాటు తొమ్మిది మంది కొత్త సూపరింటెండెంట్‌లను

మిగతా 2లో...

### మెగా డీఎస్సీపై వైసీపీ

# విషప్రచారం

♦ దేవినేని ఉమామహేశ్వరరావు



అమరావతి, మే 26 : వైసీపీపై మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మెగా డీఎస్సీ విషయంలో వైసీపీ నేతలు విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేక ఫేక్ ట్వీట్లు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

డీఎస్సీపై మాట్లాడే హక్కు లేదు

మెగా డీఎస్సీని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని, భవిష్యత్తులో కూడా అదే విధంగా నిర్వహిస్తామని దేవినేని ఉమ స్పష్టం చేశారు.

2 లో

### ప్రధాని మోదీకి తమిళనాడు సీఎం విజయ్ లేఖ..

# ఏం కోరారంటే?

- కావేరీ నదిపై కొత్త వివాదం
- కర్ణాటక డ్యామ్ ప్రతిపాదనకు తమిళనాడు వ్యతిరేకత
- మేకేదాటు ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్
- త్వరలోనే ఢిల్లీ వెళ్లనున్న సీఎం విజయ్
- దిగువ రాష్ట్రాల అనుమతి తప్పనిసరని వ్యాఖ్య



2లో

తమిళనాడు, మే 26 : కావేరీ నది నీటి పంపకాల వివాదం మళ్లీ రాజుకుంది. కర్ణాటక కొత్త డ్యామ్ పనులకు సిద్ధమవడంతో తమిళనాడు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ప్రాజెక్టును ఆపాలని కోరుతూ ప్రధానమంత్రికి తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అత్యవసర లేఖ రాశారు. మేకెదాటు దగ్గర కర్ణాటక ప్రభుత్వం డ్యామ్ నిర్మించాలని చూస్తోంది. ఈ ప్రతిపాదనను తిరస్కరించాలని సీఎం విజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. కర్ణాటక అక్కడ భూమి పూజకు ఏర్పాట్లు చేస్తోందని లేఖలో పేర్కొన్నారు. కావేరీ నీటి వివాద ట్రైబ్యునల్ ఇచ్చిన

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



## ప్రధాని మోదీకి తమిళనాడు సీఎం విజయ్ లేఖ.. ఏం కోరారంటే?

ఆదేశాలను కర్ణాటక ఉల్లంఘిస్తోందని విజయ్ ఆరోపించారు. ఈ ఆదేశాలను గతంలో సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని తెలిపారు. ఎగువన ఉన్న రాష్ట్రాలు దిగువ రాష్ట్రాల అనుమతి లేకుండా కొత్తగా ఎలాంటి జలాశయాలు నిర్మించొద్దని పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అంగీకారం కర్ణాటకకు తప్పనిసరని వివరించారు. ట్రైబ్యునల్ అనుమతించిన ప్రాజెక్టుల జాబితాలో మేకెదాటు లేదని సీఎం విజయ్ పేర్కొన్నారు. కావేరీ బేసిన్‌లో ఇప్పటికే నీటి కొరత ఉందని లేఖలో రాశారు. ఉన్న నీటిని ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు కేటాయించారని తెలిపారు. ఇప్పుడు కొత్తగా భారీ జలాశయం నిర్మించడం సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరించడమే అవుతుందని హెచ్చరించారు. కాగా, త్వరలోనే విజయ్ ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసే అవకాశం ఉంది.

## మెగా డీఎస్సీపై వైసీపీ విషప్రచారం

నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీకి డీఎస్సీపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని మండిపడ్డారు. ఉపాధ్యాయులను అవమానించిన వైసీపీ నేతలు ముందుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు 220కి పైగా కేసులు వేశారని ఆరోపించారు. రాష్ట్రానికి గత 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, 22 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

'నా తెలుగుదేశం – నా బాధ్యత'

టీడీపీ మహానాడును విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నాయని దేవినేని ఉమ పేర్కొన్నారు. 'నా తెలుగుదేశం – నా బాధ్యత' నినాదంతో మహానాడు నిర్వహిస్తున్నామని చెప్పారు. మండుటెండలను కూడా లెక్కచేయకుండా కార్యకర్తలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని వెల్లడించారు. మహానాడు పార్టీ భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేసే కీలక వేదిక అని ఆయన అన్నారు.

అక్రమాలు బయటపడతాయి

ఈ క్రమంలోనే 'చిన్నప్పన్న' అరెస్టుతో వైసీపీ అక్రమాలు బయటపడుతున్నాయని పేర్కొన్నారు. వందల కోట్ల రూపాయల అక్రమాలు విచారణలో వెలుగులోకి వస్తున్నాయని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్ల రూపాయల దందాలకు పాల్పడ్డారని ఆరోపించారు. 2004 నుంచి జరిగిన అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయటపడతాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు.

## ఏపీ లిక్కర్ స్కాంలో ఈడీ దూకుడు

తీవ్రతరం చేసింది. ఈ స్కాంలో అక్రమ నగదు చలామణి (మనీలాండరింగ్), హవాలా మార్గాల ద్వారా భారీగా నిధులు చేతులు మారాయనే ఆరోపణలపై ఈడీ దృష్టి సారించింది. ఇందులో భాగంగానే వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబానికి ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసుల ఆధారంగా చెవిరెడ్డి భార్య, ఆయన కుమారుడు తాజాగా ఈడీ విచారణకు హాజరయ్యారు. మద్యం వ్యాపారాలు, లైసెన్సుల కేటాయింపుల వ్యవహారంలో చెవిరెడ్డి భార్య పేరిట భారీ ఎత్తున అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ ప్రాథమిక విచారణలో గుర్తించినట్లు సమాచారం. హవాలా మార్గాల ద్వారా కోట్ల రూపాయల మేర చేతులు మారినట్లు వస్తున్న ఆధారాలపై అధికారులు వీరిని విచారించారని తెలుస్తోంది. ఈ కుంభకోణంలో చెవిరెడ్డి భార్యతో పాటు ఆయన కుమారుడి పాత్రపై కూడా ఈడీ కీలక ఆధారాలు సేకరించిందని సమాచారం. ఈ కేసులో మరికొందరు రాజకీయ ప్రముఖులు, అధికారుల పేర్లు కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉండటంతో, తాజా ఈడీ విచారణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.

## ఢిల్లీలో 'అప్నాపన్' పుస్తకావిష్కరణ.. హాజరైన మంత్రి లోకేశ్

వ్యవసాయ పరిశోధన మండలి ఆవరణలో ఈరోజు (మంగళవారం) ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై 'అప్నాపన్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ నాయకులు, పలువురు సాహితీ ప్రముకులు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా పలువురు జాతీయ నాయకులతో సమావేశమై శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వం, వ్యక్తిత్వం, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధంపై శివరాజ్ సింగ్ చౌహాన్ తన అనుభవాలను ఈ పుస్తకంలో వివరించినట్లు కార్యక్రమంలో ప్రసంగించిన నేతలు చెప్పారు.

## స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలపై సీఎం చంద్రబాబు సమీక్ష.. వ్యవసాయ అనుబంధ రంగాలపై కీలక చర్చ

విస్తరణ, ఎగుమతుల అవకాశాలపై కూడా సమావేశంలో చర్చించారు. రైతుల ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని అధికారులు వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో మార్పులు

ప్రభుత్వం నియమించింది. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రఘునందన్‌ను నియమించగా, కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా డాక్టర్ పి. ఉషాకిరణ్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ మార్పులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపినట్లు సమాచారం.

## వెళ్లగొట్టక ముందే పారిపోండి.. బంగ్లా చొరబాటుదారులకు సువేందు వార్నింగ్

బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వారికి మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలి? దేశ వనరులను మనం ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. బంగ్లా పౌరులు స్వచ్ఛందంగా, శీఘ్రంగా వెళ్లకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సరిహద్దు సమీపంలో బంగ్లాదేశీయులు

కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.

## జలజీవన్ మిషన్, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ డీకే బాలాజి






మచిలీపట్నం,(ప్రజా సీమ): మే 26 : జలజీవన్ మిషన్ పథకం కింద చేపడుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్), డ్వామా, జిల్లా పంచాయతీ, ఐసిడిఎస్ శాఖల అధికారులతో జలజీవన్ మిషన్ పథకం పురోగతి, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాలలో తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. జలజీవన్ మిషన్ పథకం కింద మంజూరైన పనుల వివరాలు, వాటి పురోగతి, బిల్లుల చెల్లింపు స్థితిగతులను జిల్లా కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అనే విషయంపై ఆరా తీశారు.కోడూరు మండలంలో అత్యధికంగా పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ, కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇతర మండలాల్లో కూడా ఇదే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలాల్లో పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలని సూచించిన కలెక్టర్, నిర్మాణాల్లో నాణ్యమైన సామాగ్రి వినియోగించాలని చెప్పారు. టాయిలెట్లలో టైల్స్, కమోడ్స్, స్టీల్ కొళాయిలు, సరిపడా వెంటిలేషన్ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. సంక్షేమ వసతి గృహాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి చేయాలని సూచించారు. అవసరమైన పనులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సంబంధిత పనులు చేపడతామని వెల్లడించారు. త్వరలో క్షేత్రస్థాయి పర్యటన చేపట్టి సంబంధిత పనులనుస్వయంగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వహణాధికారి సోమశేఖర్, మచిలీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నటరాజన్, జడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, డ్వామా పీడీ ఎన్ శివప్రసాద్ యాదవ్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డిపిఓ ధనలక్ష్మి, మండలాల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖతార్ నేలపై తెలుగు గర్వాన్ని ప్రతిధ్వనింపజేసిన మహాసభ




(ప్రజా సీమ) మే 26(పెనమలూరు):ఖతార్‌లో తెలుగు డయాస్పోరా ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 104వ జయంతి వేడుకలు అపూర్వ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మరియు ప్రముఖ వక్త సత్యవాణిని ఐసీసీ ఇండియన్ కల్చరల్ సెంటర్ ఘనంగా సత్కరించడం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విషయాన్ని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావెళ్ల వరుణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భారతీయులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సభ ప్రాంగణం మొత్తం ఆత్మీయత, ఆనందం, గౌరవ భావాలతో నిండిపోయింది. "ఖతార్ నేల కంపించేలా జనసందోహం" అన్న వ్యాఖ్య అక్షరాల నిజమయ్యేలా ప్రేక్షకుల స్పందన కనిపించింది. ఐసీసీ అధ్యక్షులు ఏపీ మణికంఠం గారు భారతీయ సంప్రదాయ పద్ధతిలో శాలువాలు, జ్ఞాపికలతో అతిథులను ఘనంగా సన్మానించారు. సభలో ప్రతి క్షణం తెలుగు సంస్కృతి, ఐక్యత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా సత్యవాణి ప్రసంగం సభలోని ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసింది. ఖతార్ దేశం ఎదుర్కొన్న బ్లాకేడ్ నుంచి యుద్ధ పరిస్థితుల వరకు ప్రజల ఐక్యత, నాయకత్వ ధైర్యం దేశాన్ని ఎలా ముందుకు నడిపించాయో ఆమె హృదయానికి హత్తుకునేలా వివరించారు. ఖతార్ అమీర్‌ను ప్రశంసిస్తూ అక్కడి భారతీయ సమాజం సేవాభావాన్ని కొనియాడారు.ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, ఐసీసీ కమ్యూనిటీ అందించిన గౌరవం తన జీవితంలో చిరస్మరణీయ ఘట్టమని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమై సేవ చేసే నాయకత్వానికి విదేశాల్లోనూ ఇంతటి ఆదరణ లభించడం సభలో భావోద్వేగ వాతావరణాన్ని సృష్టించింది. ఒకవైపు ప్రజాసేవలో నడిచే నాయకుడు, మరోవైపు సమాజానికి మార్గనిర్దేశం చేసే వక్త --- ఇలాంటి రెండు గొప్ప వ్యక్తిత్వాలు ఒకే వేదికపై కనిపించడం ఖతార్ తెలుగు సమాజానికి అరుదైన సందర్భంగా నిలిచింది. ఈ మహత్తర కార్యక్రమం విజయవంతం కావడంలో ఎన్ఆర్ఐ టీడీపీ ఖతార్ అధ్యక్షులు రమణయ్య గొట్టిపాటి కృషి విశేషంగా నిలిచింది. ఖతార్‌లో తెలుగు సమాజాన్ని ఐక్యంగా ముందుకు నడిపిస్తూ సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక వేడుకలు, ప్రజా అనుబంధ కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడిగా ఆయనపై సభలో ప్రశంసల వర్షం కురిసింది. తెలుగు సంస్కృతిని కాపాడే వేదికలు, సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకువచ్చే సేవాభావం, ప్రజల కోసం పనిచేసే నాయకత్వం ఉన్నంతకాలం ఖతార్‌లో తెలుగుజాతి గర్వంగా నిలుస్తూనే ఉంటుందని ఈ సభ మరోసారి చాటిచెప్పింది.

## పండుగ వాతావరణం లో మహానాడు 2026

### -ఎం ఎల్ ఏ శ్రీరాం తాతయ్య పిలుపు

జగ్గయ్యపేట: మే 26 : తెలుగుజాతి ప్రగతి తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం. ఏడాదికి ఒకసారి అంగరంగ వైభవంగా ఆత్మీయ వాతావరణం లో జరిగే మహానాడుకి పసుపు సైన్యం సిద్ధమైంది మహానాడు అంటే కేవలం పార్టీ కార్యక్రమం కాదు. తెలుగుదేశం బలం త్యాగం క్రమశిక్షణ సమస్త గత స్ఫూర్తిగా ప్రతిబింబం. ఈనెల 27 , 28 తేదీల్లో జరగనున్న మహానాడు ఈసారి హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ 1875 క్లస్టర్ల వేదికగా మునిపెన్నడూ లేనివిధంగా ఈసారి మహానాడు జరగబోతుంది. జగ్గయ్యపేట నియోజకవర్గంలో 11 క్లస్టర్లతో మహానాడు 11 ప్రదేశాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. 2024 మహానాడు ను శ్రీ శక్తి మహానాడు దీంతో నిర్వహిస్తున్నారు. మహిళలను పెద్ద ఎత్తున ప్రోత్సహించారని తెలుగుదేశం పార్టీ లక్ష్యమే ఇందుకు కారణం. నియోజక వర్గంలో ప్రతి ఒక్క కార్యకర్త ఈ మహానాడులో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక జగ్గయ్యపేట నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పిలుపు నిచ్చారు.

## సింగరేణిపై కాంగ్రెస్ అక్రమాలు మరిన్ని బయటపెడతా

సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా? కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్‌రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో – సింగరేణి బచావో' బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిం దని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వా నికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# కువైట్ తెలుగు కళా సమితి అధ్యక్షులు నూతన కార్యవర్గం ఏర్పాటు



రాజంపేట (ప్రజా సీమ): వైఎస్ఆర్ కడప జిల్లా రాజంపేట మండలం తాళ్లపాక గ్రామానికి చెందిన బాలరాజు చంద్రశేఖర రాజు కువైట్ తెలుగు కళా సమితి అధ్యక్షుడిగా కువైట్లో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షణకు 30 ఏళ్లుగా కృషి చేస్తున్న తెలుగు కళా సమితి అధ్యక్షుడిగా ఎన్నుకున్న నేపథ్యంలో తనకి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. కువైట్ దేశంలో తెలుగు భాష అభివృద్ధికి సాంస్కృతి సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యవర్గంలో ఉపాధ్యక్షురాలుగా లక్ష్మీ సుధా దేవత, ప్రధాన కార్యదర్శిగా సౌజన్య కునాల. సంయుక్త కార్యదర్శిగా విజయలక్ష్మి నాయుడు, కోశాధికారిగా గుంటూరు సునీల్ కుమార్ సంయుక్త కోశాధికారిగా ప్రియదర్శనం ప్రియదర్శనం గట్ల ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా లాస్వికాఖ్యాతం,విష్ణు ప్రియ దప్పలపూడి, వరాహలక్ష్మి అమృత దుర్గా, సాయి అనుహ్య, సుజిత రెడ్డి రమాదేవి సురేష్ బాబులు నియమితులయ్యారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి కువైట్ తెలుగు కళా సమితికి బాలరాజు చంద్రశేఖర్ రాజు ఎన్నిక కావడం విశేషం.

# మిట్స్ విద్యార్థులకు కృత్రిమ మేధస్సుపై అవగాహన కార్యక్రమం

## - ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ వెల్లడి






కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో విద్యార్థులలో కృత్రిమ మేధస్సు (ఏఐ)పై అవగాహన పెంపొందించేందుకు మిట్స్ స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్ఏసి) ఆధ్వర్యంలో ఏ.ఐ క్లబ్ – ఏ.ఐ లెర్నింగ్ హబ్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధస్సు ప్రపంచాన్ని మారుస్తున్న అత్యంత శక్తివంతమైన సాంకేతికతగా ఎదుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ప్రతి రంగంలో ఏ.ఐ కీలక పాత్ర పోషించను న్నందున,ఇంజనీరింగ్ విద్యార్థులు ఏ.ఐ,మెషిన్ లెర్నింగ్,డేటా సైన్స్,రోబోటిక్స్ మరియు ఆటోమేషన్ వంటి సాంకేతిక నైపుణ్యాలను అభ్యసించడం అత్యంత అవసరమన్నారు. విద్యార్థులకు వినూత్న ఆలోచనలు,పరిశోధన,సాంకేతిక అభ్యాసం మరియు ప్రాక్టికల్ నాలెడ్జ్ను అందించే అద్భుత వేదికగా ఏ.ఐ లెర్నింగ్ హబ్ నిలుస్తుందని తెలిపారు. ఈ క్లబ్ ద్వారా హ్యాకథాన్లు,వర్క్‌షాపులు,కోడింగ్ శిక్షణలు,ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాస కార్యక్రమాలు,ఇండస్ట్రీ నిపుణులతో ఇంటరాక్షన్ సెషన్లు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత,సమస్య పరిష్కార నైపుణ్యాలు,టీమ్‌వర్క్ మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. భవిష్యత్తులో ప్రతి రంగంలో ఏ.ఐ వినియోగం పెరుగుతున్నందున,ఏ.ఐ టూల్స్‌పై అవగాహన కలిగిన ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా విస్తృత అవకాశాలు లభిస్తాయి. విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ,మెరుగైన ఉద్యోగ అవకాశాలు, ఇంటర్న్‌షిప్‌లుస్టార్టప్ అవకాశాలు మరియు పరిశోధన రంగాల్లో ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రెడ్డి హేమంత,ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్ షేక్ టిప్పు రెహమాన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమాన్ని దిగ్విజయం చేయండి

## - టిడిపి యువ నాయకులు సైషావలి,శ్రీకర్ రెడ్డి పిలుపు





మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఈనెల 27,28 తేదీలలో వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా మహానాడును నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పెద్దమండ్యం మండలం,కలిచెర్ల సమీపంలోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్ నందు జరిగే మహానాడు వేడుకకు పార్టీ శ్రేణులు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని టిడిపి మండల యువ నాయకులు సైషావలి,శ్రీకర్ రెడ్డిలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ 27,28 తేదీలలో రాష్ట్రంలోని అన్ని క్లస్టర్ల పరిధిలో మహానాడును నిర్వహించాలని టిడిపి అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు పిలుపునిచ్చారన్నారు. వర్చువ ల్ విధానం ద్వారా మహానాడు నిర్వహించడంతో ఇంధన పొదుపు చేయాలనే ప్రధాని మోడీ ఆదేశాన్ని పాటించినట్లు అవుతుందన్నారు. మహానాడుకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,ఈ కార్యక్రమానికి తరలివచ్చే నాయకులు,కార్యకర్తలకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అందరికీ ఇదే ఆహ్వానంగా భావించి ప్రతి తెలుగుదేశం నాయకుడు,కార్యకర్త మహానాడుకు హాజరై దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.

# శుభ్రత పరిశుభ్రత మనందరి బాధ్యత

## -డిప్యూటీ ఎంపీడీవో నస్రిన్ బేగం




చిట్వేలి (ప్రజా సీమ): శుభ్రత పరిశుభ్రత మనందరి బాధ్యతగా తీసుకోవాలని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యకరమని డిప్యూటీ ఎంపీడీవో నస్రిన్ బేగం, అన్నారు. చిట్వేలి గ్రామపంచాయతీలో స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడంలో అధికారులు చొరవ చూపారు. గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లుగా అధికారులు ఉండడం పట్ల పంచాయతీ అభివృద్ధి పనులపై చొరవ చూపడం పట్ల ప్రజలు కూడా వారికి సహకారం అందించాలని అధికారులు కోరడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుభ్రత అనే పదంలోనే మన ఆరోగ్యం ఉందన్నారు. చిట్వేలి గ్రామపంచాయతీలో ఎంపీడీవో శ్రీనివాసులు, చిట్వేలి స్పెషల్ ఆఫీసర్ ఆయన పర్యవేక్షణలో త్రాగునీరు, పారిశుద్ధ్యం వీధి దీపాలు, వంటి వాటిపై తక్షణమే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కూడా సహకారం అందించాలని ఆమె కోరారు. విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం వలన మనకే అనారోగ్యం వస్తుందని ఆరోగ్యకరమైన వాతావరణం రావాలన్న శుభ్రత పరిశుభ్రతను పాటించడం అవసరమని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి గ్రామపంచాయతీ కార్యదర్శి రమణ, పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యకు అధికారుల కృషి

## -పైప్ లైన్ కు ఏర్పాట్లు

## -ఎంపీడీవో శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గిరిధర్



చిట్వేలి (ప్రజా సీమ):ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని చేరువయ్యేందుకు మండలంలోని అధికారులు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లా చిట్వేలి మండలంలోని గట్టుమీద పల్లె, గ్రామంలో నూతనంగా భవనాలు నిర్మించుకొని కాలనీలో ఏర్పాటైన గృహాల వారికి నీటి సదుపాయం లేక త్రాగునీటితో ఇబ్బందులు పడుతున్న విషయం చిట్వేలి మండల ఎంపీడీవో శ్రీనివాసులు, ఆర్ డబ్ల్యూ ఎస్ఏఈ గిరిధర్, అక్కడ సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన అధికారులు త్రాగునీరు సరఫరా చేసేందుకు పనులు కొనసాగించారు. మంగళవారం, పైప్ లైన్ ఏర్పాటుకు జెసిబి యంత్రంతో పైప్ లైన్ తీసే పనిలో పడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్న లక్ష్యాన్ని చేరువ చేయాలన్న విధానంపై అధికారులలో ఓ స్పష్టత ఉంది. ఈ నేపథ్యంలోనే అక్కడి ప్రజలు ఇబ్బందులను గుర్తించిన అధికారులు చకచక త్రాగునీరు అందించేందుకు చురుగ్గా పనులు సాగిస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రతి గ్రామ పంచాయతీని అభివృద్ధి వైపు తీసుకు వెళ్లాలన్న ఆయన లక్ష్యాన్ని అన్ని విధాల నెరవేర్చేందుకు సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపడం పట్ల ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మున్సిపల్ షాపుల వేలంలో భారీ అక్రమాలు

## - బినామీలు,సిండికేట్ దారులపై చర్యలు తీసుకోవాలి

## - మునిసిపల్ ఏఓ ప్రకాష్ కి బీవైఎస్ నాయకుల వినతి



మదనపల్లె (ప్రజా సీమ) : మున్సిపాలిటీ పరిధిలోని వాణిజ్య దుకాణాల (మునిసిపల్ షాప్ రూమ్స్) బహిరంగ వేలం ప్రక్రియలో నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి,భారీ అక్రమాలకు పాల్పడుతున్నారని బహుజన యువసేన (బీవైఎస్) అధ్యక్షుడు పునీత్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో ఆయన స్థానంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏ.ఓ) ప్రకాష్ ని కలిసి పునీత్ కుమార్ ఆధ్వర్యంలో బహుజన యువసేన నాయకులు ఒక సమగ్ర ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు.?ఈ సందర్భంగా పునీత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక నిరుద్యోగ యువతకు,చిన్న వ్యాపారులకు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ,మహిళా వర్గాలకు ఉపాధి కల్పించాల్సిన మున్సిపల్ షాపులు ప్రస్తుతం కొంతమంది పాత లీజుదారుల చేతుల్లో బందీగా మారారని ఆరోపించారు. ప్రస్తుతం జరుగుతున్న వేలం కేవలం ప్రహసనంగా మారిందని,పాతవారే గ్రూపులుగా (సిండికేట్) ఏర్పడి కొత్తవారెవ్వరినీ వేలంలో పాల్గొననివ్వకుండా అడ్డుకుంటూ మళ్లీ ఆ రూములను వారే దక్కించుకుంటున్నారని మండిపడ్డారు,ఒకే వ్యక్తి పదుల సంఖ్యలో షాప్ రూములను తన పేరిట,బినామీల పేరిట ఉంచుకుని వ్యాపార సామ్రాజ్యాన్ని నడుపుతున్నారని,ఇది నిరుద్యోగుల హక్కులను కాలరాయడమేనని అన్నారు,మున్సిపాలిటీ నుంచి అతి తక్కువ అద్దెకు రూములను తీసుకుని,నిబంధనలకు విరుద్ధంగా మూడో వ్యక్తికి (థర్డ్ పార్టీ) నెలకు వేలాది రూపాయలకు సబ్–లీజుకు ఇస్తూ దళారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ధ్వజమెత్తారు.?మదనపల్లె మున్సిపల్ కాంప్లెక్స్‌లలో అసలు లీజుదారులు ఎవరు,అక్కడ వ్యాపారం చేస్తోంది ఎవరనే అంశాలపై ఒక ప్రత్యేక బృందంతో తక్షణమే క్షేత్రస్థాయి విచారణ (ఫిజికల్ వెరిఫికేషన్ ) జరిపించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఒకే వ్యక్తి ఆధీనంలో ఉన్న రూములను,సబ్–లీజుకు ఇచ్చుకున్న దుకాణాల లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని,?ప్రైవేట్ వ్యక్తుల పేర్లపైకి మారిన విద్యుత్ మీటర్లను తక్షణమే తొలగించి,తిరిగి మున్సిపాలిటీ పేరిట మార్చేలా విద్యుత్ శాఖను ఆదేశించాలన్నారు.?భవిష్యత్తులో సీసీ కెమెరాల నిఘాలో రిజర్వేషన్ నిబంధనలు (రూల్ ఆఫ్ రిజర్వేషన్) పాటిస్తూ పారదర్శకంగా పునఃవేలం (రీ – ఆక్షన్) నిర్వహించాలి,ఈ తీవ్రమైన అవినీతిపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే,అర్హులైన పేద,మధ్యతరగతి వ్యాపారుల పక్షాన బహుజన యువసేన ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని,అలాగే ఈ అక్రమాలను ఉన్నతాధికారుల దృష్టికి మరియు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తామని పునీత్ కుమార్ హెచ్చరించారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్ క్రాస్ నూతన కమిటీ సభ్యులు

చిత్తూరు, మే 26 : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, చిత్తూరు జిల్లా శాఖ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవ జిల్లా చైర్మన్ డా. ఎం. తేజోమూర్తి, గౌరవ వైస్ చైర్మన్ శ్రీ కె. గోవర్ధన్ బాబి, గౌరవ కోశాధికారి శ్రీ ఆర్. రాజగోపాల్ నాయుడు లను మంగళవారం జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్, ఐఏఎస్‌ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి శ్రీ ఎం. వెంకటరమణ నూతన కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్‌కు పరిచయం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు విస్తృతంగా నిర్వహించి రక్త నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని, అంబులెన్స్ సేవలు, పేదలకు సహాయ కార్యక్రమాలు, ఆరోగ్య సేవలు మరియు ఇతర మానవతా కార్యక్రమాలలో మరింత చురుకుగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# వృషభాచలేశ్వర ఆలయ అభివృద్ధికి కమీషనర్ హామీ



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:స్థానిక పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీలక్ష్మి వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయించాలని దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ కు టీటీడీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి చేసినట్లు దేవస్థానం ఛైర్మన్ పివి రమణ వెల్లడించారు. ఇటీవల వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై టిటిడి పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డిని కలిసి విన్నవించిమన్నారు. ఈ నేపథ్యంలో భానుప్రకాశ్ రెడ్డి మంగళవారం దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ ను కలిసి వినతి పత్రం సమర్పించి దేవస్థానం అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంకు చెందిన ఎద్దుల కొండపై ఆలయ ప్రాకారం, తూర్పు- పడమర గాలిగోపురాలు, ఫ్లోరింగ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అలాగే ఎద్దులకొండ మధ్య భాగంలో ఉన్న పద్మనాభ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కమిషనర్ కు విన్నవించారు. అలాగే దేవస్థాన అనుబంధ ఆంజనేయ స్వామి ఆలయంలో నాయీ బ్రాహ్మణులను నియమించే చర్యలు తీసుకోవాలని కోరగా కమిషనర్ సానుకూలంగా స్పందించి ఆలయాల అభివృద్ధికి నిధులతో పాటు నాయీ బ్రాహ్మణులను నియమిస్తామని హామీ ఇచ్చినట్లు భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆలయాల అభివృద్ధికి నిధుల కోసం కమిషనర్ తో మాట్లాడి అభివృద్ధికి కృషి చేస్తున్న భాను ప్రకాశ్ రెడ్డికి దేవస్థానం తరుపున ఛైర్మన్ పివి రమణ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి సేవలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి





రైల్వే కోడూరు (ప్రజా సీమ ): తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం .కుక్కలదొడ్డి గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి దర్శించుకొన్న వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. వైఎస్ఆర్సిపి టౌన్ అధ్యక్షులు సి హెచ్ రమేష్ బాబు, ఏపీ మాజీ టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, సర్పంచులు రమణయ్య, దార్ల చంద్రశేఖర్, హరికృష్ణ రెడ్డి,ఆర్వి రమణ, గోపి, సుబ్రహ్మణ్యం రాజు, చెంగల్ రెడ్డి,మావిళ్ళ సుబ్బయ్య , మాజీ సర్పంచ్ బై శంకర్ రెడ్డి, ఎంపిటిసి నూక మహేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు , కృష్ణారెడ్డి రెడ్డి, రమణా రెడ్డి, రత్తయ్య, శ్రీనివాసులు రెడ్డి,అనంతరాజుపేట మణి, లక్ష్మీపతి, పవన్ రెడ్డి తో పాటు పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో కూటమి ప్రభుత్వం విఫలం

## - ఆందోళనలకు సిద్ధం : అభివర్షిత్ రెడ్డి




రామసముద్రం (ప్రజా సీమ) : ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్సీపీ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రటరీ అభివర్షిత్ రెడ్డి మంగళవారం విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడంతో పేద,మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. విద్యను కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ఫీజులను విడుదల చేయకపోతే మదనపల్లె, పుంగనూరులో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# అమృత్ -2తో మదనపల్లి ప్రజల దాహార్తిని తీరుస్తాం

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

## - రూ.22 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు పనులకు భూమిపూజ





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె ప్రజల దహార్తిని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవతో చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి మదనపల్లి పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు అమృత- 2 పథకం ద్వారా 22 కోట్ల చేపట్టిన నిర్మాణ పనులకు నేడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చేందుకు 22 కోట్ల రూపాయలతో మంచినీరు అందించే ప్రాజెక్టుకు నేడు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు బాలు స్వామి,జెసిబి వేణు,బీదం గురునాథ్ యాదవ్,జీవీ నాయుడు,జెసిబి ఈశ్వర్ నాయుడు,సోమశేఖర్ నాయుడు,నయాజ్, ఇక్బాల్,నవీన్ చౌదరి,పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో టీడీపీ అంతర్గత విభేదాలు ముదురుతున్నాయా

## -ఎస్ఎస్ మాల్ వివాదంతో ఉక్కు ప్రవీణ్

## -ఎమ్మెల్యే వరద వర్గాల మధ్య ఉద్రిక్తత



పొద్దుటూరు, మే 26(ప్రజాసీమ): ప్రొద్దుటూరులో ఎస్ఎస్ మాల్ వివాదం రాజకీయంగా వేడెక్కింది. అధికార పార్టీకి చెందిన నేతల మధ్య విభేదాలు బహిరంగరంగానికి రావడంతో పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉక్కు ప్రవీణ్ రెడ్డి మరియు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి వర్గీయుల మధ్య తీవ్ర వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. ఎస్ఎస్ మాల్‌కు సంబంధించి అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఉక్కు ప్రవీణ్ రెడ్డి గత వారం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఫిర్యాదు ఆధారంగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు మాల్ వద్దకు వెళ్లి పరిశీలనలు చేపట్టినట్లు సమాచారం. ఇదే సమయంలో ఎస్ఎస్ మాల్‌లో కొండారెడ్డికి వాటాలు ఉన్నాయని, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కోట్లు తీసుకుని అనుమతులు ఇప్పించారని ప్రవీణ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారం ఉద్రిక్తతలకు దారితీయడంతో ఎస్ఎస్ మాల్ వద్ద లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పోలీసులు భావించారు. దీంతో ఎస్పీ ఆదేశాల మేరకు ప్రవీణ్ రెడ్డిని అక్కడి నుంచి ఆయన నివాసానికి తరలించినట్లు తెలుస్తోంది. అనంతరం ప్రవీణ్ రెడ్డి ఇంటిపై కొందరు దాడికి పాల్పడిన ఘటన సంచలనంగా మారింది. ఈ దాడిపై స్పందించిన ప్రవీణ్ రెడ్డి, “రాచమల్లు -- కొండారెడ్డి కలిసి నాపై రాజకీయ పోరాటం చేయాలనుకుంటున్నారు. గత ఐదేళ్లుగా రాచమల్లు వద్ద ఉన్న వారే నా ఇంటిపై దాడికి వచ్చారు” అంటూ ఆరోపించారు. ఈ విషయాన్ని పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం ప్రొద్దుటూరులో ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా, పార్టీ అంతర్గత విభేదాలు మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆత్మకూరు నియోజకవర్గం టీడీపీ మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - ఆత్మకూరు టీడీపీ పరిశీలకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి









సిద్ధవటం (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని ఈనెల 27,28 తేదీలలో వర్చువల్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా మహానాడును నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆత్మకూరు నియోజవర్గంలోని 11 క్లస్టర్లు జరిగే మహానాడు వేడుకకు పార్టీ శ్రేణులు,ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి తో పాటు ఆత్మకూరు నియోజవర్గ పరిశీలకులు మోహన్ రెడ్డి మంగళవారం వారు మాట్లాడుతూ 27,28 తేదీలలో రాష్ట్రంలోని అన్ని క్లస్టర్ల పరిధిలో మహానాడును నిర్వహించాలని టిడిపి అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు పిలుపునిచ్చారన్నారు. వర్చువల్ విధానం ద్వారా మహానాడు నిర్వహించడంతో ఇంధన పొదుపు చేయాలనే ప్రధాని మోడీ ఆదేశాన్ని పాటించినట్లు అవుతుందన్నారు. మహానాడుకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని,ఈ కార్యక్రమానికి తరలివచ్చే నాయకులు, కార్యకర్తలకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అందరికీ ఇదే ఆహ్వానంగా భావించి ప్రతి తెలుగుదేశం నాయకుడు,కార్యకర్త మహానాడుకు హాజరై దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.



# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

## - డీఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి - స్మార్ట్ కిచెన్ షెడ్ పనులను పరిశీలన

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్మాణ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని డిఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి సంబంధిత కాంట్రాక్టర్ ని ఆదేశించారు. మంగళవారం వేంపల్లెకు విచ్చేసిన ఆమె రూ.38 లక్షలతో నిర్మాణం జరుగుతున్న స్మార్ట్ కిచెన్ పనులను పరిశీలించి కాంట్రాక్టర్ కు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే లోపు స్మార్ట్ కిచెన్ షెడ్ పనులు పూర్తి కావాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అలాగే పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకటేశ్వర రావు, పిఆర్ ఏఇ శ్రీనువాసులు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో రాళ్ళు రువ్వుకున్న తెలుగు దేశం వర్గీయులు

**- పోలీసుల లాఠీ చార్జి - భారీగా మోహరించిన పోలీసులు**




ప్రొద్దుటూరు( ప్రజా సీమ):అధికార తెలుగు దేశం పార్టీకి చెందిన కొందరు బహిరంగంగా బాహాబాహిగా ఒకరిపై ఒకరు రాళ్ళు రువ్వుకున్నారు. మంగళవారం సాయంత్రం తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ ఎస్ మాల్ ను తనిఖీ చేసేందుకు వచ్చిన జిల్లా అగ్నిమాపక అధికారి శరత్ బాబు, సిబ్బంది వారి వెంట ప్రవీణ్ కుమార్ రెడ్డి కూడా రావడంతో ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి వర్గం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రవీణ్ కు, ఎమ్మెల్యే వర్గీయుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. తర్వాత మాట మాట పెరగడంతో ఇరువురు రాళ్ళ దాడికి దిగారు. దీంతో ప్రవీణ్ ఇంటిపైకి వెళ్లేందుకు ఎమ్మెల్యే వరద అనుచరులు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు ఆందోళనకారులపై లాఠీచార్జ్ చేశారు. ఎస్ ఎస్ మాల్, ప్రవీణ్ ఇంటి దగ్గర భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజుల నుంచి ప్రవీణ్, ఎమ్మెల్యే కుమారుడు కొండారెడ్డి మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం విదితమే.

# శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో ముక్కా రూపానంద రెడ్డి




రైల్వే కోడూరు ( ప్రజా సీమ ) తిరుపతి జిల్లా కోడూరు మండలం కుక్కల దొడ్డి గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న లిరైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్,కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఈ సందర్భంగా ప్రజలు,నాయుకులు తీర్థ ప్రసాదాలు అందజేసిన అనంతరం బాబు గారు ఏర్పాటు చేసిన విందు భోజనం కార్యక్రమంలో పాల్గొన్నడం జరిగింది,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గువ్వలచెరువు ఘాట్‌లో ట్రాఫిక్ స్తంభనం

**-బోల్తాపడ్డ గ్యాస్ ట్యాంకర్ తొలగింపులో అధికారులకు తలనొప్పి**




కడప, మే 26 (ప్రజా సీమ): కడప--రాయచోటి ప్రధాన రహదారిలోని గువ్వలచెరువు ఘాట్ వద్ద బోల్తాపడ్డ గ్యాస్ ట్యాంకర్‌ను తొలగించే ప్రక్రియ మంగళవారం కూడా కొనసాగింది. సోమవారం బెంగళూరు వైపు నుంచి వస్తున్న గ్యాస్ ట్యాంకర్ ఐదో మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో రహదారిపై వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ట్యాంకర్‌లో గ్యాస్ ఉండటంతో ప్రమాద అవకాశాలను దృష్టిలో ఉంచుకొని పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా సహాయక చర్యలు చేపట్టారు. చింతకొమ్మదిన్నె సీఐ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో భారీ క్రేన్లతో ట్యాంకర్‌ను తొలగించే ప్రయత్నాలు జరిగినప్పటికీ, ట్యాంకర్ అధిక బరువుతో మూడు క్రేన్లు దెబ్బతిన్నట్లు సమాచారం. దీంతో ఘాట్ ప్రాంతంలో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది.ప్రమాదాన్ని నివారించేందుకు ట్యాంకర్‌లోని గ్యాస్‌ను ప్రత్యేక ఖాళీ ట్యాంకర్లలోకి మార్చే పనులు కొనసాగుతున్నాయి. అనంతరం బోల్తాపడ్డ ట్యాంకర్‌ను రహదారి నుంచి తొలగించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రాయచోటి, బెంగళూరు, మదనపల్లి ప్రాంతాలకు వెళ్లే వాహనాలను ఊటుకూరు రింగ్ రోడ్ మార్గంగా రాజంపేట లేదా వేంపల్లి వైపు మళ్లిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనలో ఒక క్రేన్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కావడంతో చికిత్స అందించినట్లు అధికారులు వెల్లడించారు.

# ఇ.వి.యం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

గుంటూరు, మే 26 : గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఇ.వి.యం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ మంగళవారం తనిఖీ చేశారు. గోడౌన్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను, గార్డ్ రూంల పరిస్థితి, సీసీటీవీలో పనితీరు, ఇన్వర్టర్ స్థితి క్షుణ్ణంగా పరిశీలించారు. అప్రమత్తంగా పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణా రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఎస్.ఇ, గృహ నిర్మాణ సంస్థ ఇన్చార్జ్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎడ్ల భాస్కర్ రావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు తానా చేయూత -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**-700 టార్పలిన్లు,100 చార్జింగ్ స్ప్రేయర్లు పంపిణీ**





(ప్రజా సీమ)గుడివాడ, మే 26:ప్రవాసాంధ్రుల దాతృత్వానికి తానానే నిదర్శనం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. వేలాది రైతులకు చేయూతనిస్తున్నా ప్రవాసాంధ్రుల ఎమ్మెల్యే కొనియాడారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం - తానా ఆధ్వర్యంలో, ట్రెజరర్ కసుకుర్తి రాజా, ఎమ్మెల్యే రాము ఆర్థిక సహకారంతో గుడివాడ నియోజకవర్గ రైతులకు స్ప్రేయర్లు, టార్పలిన్లు పంపిణీ కార్యక్రమం గుడివాడ మార్కెట్ యార్డ్ రంగంలో సోమవారం ఘనంగా జరిగింది. రూ.25 లక్షల వ్యయంతో సమకూర్చిన 700 టార్పలిన్లు, 100 చార్జింగ్ స్ప్రేయర్లను వ్యవసాయ శాఖ అధికారులు, కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రైతులకు అందజేశారు. ముందుగా రైతులకు అందించే స్ప్రేయర్లు,టార్పలిన్లను రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ దేశం మీద ప్రేమతో ప్రవాసాంధ్రులు గొప్ప కార్యక్రమాలు చేసే సంస్థ తానా అని కొనియాడారు. రైతు కుటుంబంలో పుట్టి వేలాది మంది రైతులకు సహాయం అందిస్తున్న రాజా గొప్ప వ్యక్తి అన్నారు. రైతన్నలకు మేలు చేసే కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని, రైతన్నలసంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వరదల సమయంలో రైతులకు అండగా నిలిచామని, కాలువల అభివృద్ధి, డ్రైనేజీలలో సిల్ట్‌తొలగింపు పనులు పెద్ద ఎత్తున చేసి రైతాంగ సుదీర్ఘ సమస్యలనుపరిష్కరిస్తున్నామని తెలిపారు. పనిచేసే ప్రభుత్వానికి, మనందరం అండగానిలవాలని పిలుపునిచ్చారు.తానా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి మాట్లాడుతూ రైతు కోసం తానా కాన్సెప్ట్, పి.4లో భాగంగా రైతులకు సహాయం చేయాలనే లక్ష్యంతో తానా తరపున రాజా, ఎమ్మెల్యే రాము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 3 నియోజకవర్గాల్లో రూ.1.03 కోట్లతో సహాయ కార్యక్రమాలు చేశామని, ఎమ్మెల్యే రాము కృషి ఫలితంగా నేడు గుడివాడలో కార్యక్రమం చేసినట్లు చెప్పారు. ప్రతి రైతుకూ టార్పలిన్లు అవసరమని, ఖరీదైన స్ప్రేయర్లను కూడా ఉచితంగా ఇవ్వడం పట్ల రైతులు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీతో ఇచ్చేవి ఉచితంగా అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే రాముకు, దాతృత్వంతో అందిస్తున్న తానా రాజాకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడివాడ,గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు,జనసేన పార్టీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు తోట చిన్నారి, కళింగ కార్పొరేషన్ చైర్మన్ మజ్జాడ నాగరాజు, సీనియర్ టిడిపి నాయకులు లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, గుడివాడ నియోజకవర్గ టిడిపి నాయకులు వెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రంగబాబు, వలురుపల్లి వెంకటేశ్వరరావు, పులవర్తి డేవిడ్, అంజిరెడ్డి, పెద్ది వీరభద్రరావు, మల్లిపెద్ది సుబ్రమణ్యం, తోట వెంకటేశ్వరరావు, బుర్ర నాగేశ్వరరావు, గొర్ల శ్రీలక్ష్మి, మాదాల సునీత, అమర్ బాబు, దేవేంద్రుడు, బొప్పన శివప్రసాద్, రాజు, వంశీకృష్ణ, తోకల క్రాంతి, పిల్ల సాల్మన్, తోట సాయి గంగరాజు, రెడ్డిఅప్పరావు, దరపురెడ్డి శేషు, పామర్తి సత్తిబాబు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో మూగజీవాల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధింపులపై ప్రకాశం, మార్కాపురం జిల్లాల పోలీసులు ప్రత్యేక నిఘా

**- మూగజీవాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం.. 53 ప్రత్యేక బృందాల ఏర్పాటు**



ఒంగోలు, (ప్రజా సీమ) మే 26 : రాబోవు బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాలలో ఎటువంటి మూగజీవాల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధింపులు జరగకుండా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శ్రీ వి.హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., గారు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల స్థాయిలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి.శ్రీధర్ గారిని ను నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ మరియు ఇతర సంబంధిత శాఖలతో కలిసి ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు ఏర్పాటుచేసి జిల్లావ్యాప్తంగా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలు, చెక్‌పోస్టులు, టోల్ గేట్స్, ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అనుమానాస్పద వాహనాలను పూర్తిగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధంగా మూగజీవాలను తరలించడం, అనుమతులు లేకుండా రవాణా చేయడం, జంతు హింసకు పాల్పడడం లేదా నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, కోర్టు మార్గదర్శకాలు మరియు జంతు సంరక్షణ చట్టాలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలు, సామాజిక సామరస్యం దెబ్బతినే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి, అనుమానాస్పద రవాణా లేదా అక్రమ కార్యకలాపాలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. పోలీసు వారికి సమాచారం ఇవ్వకుండా చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకుని భౌతికదాడులకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ప్రతి మండలానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు మొత్తం 53 ప్రత్యేక బృందాలను నియమించడం జరిగింది. అదనంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశారు. గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందినప్పుడు పశు సంరక్షణ కార్యకర్తలు పోలీసులతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారానే వెళ్లి చర్యలు చేపట్టాలని సూచించారు. ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే, అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాయింట్ యాక్షన్ టీమ్‌లతో పాటు నిరంతరం పోలీసు పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలో మూగజీవాల వధ జరిగిన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మత సామరస్యానికి భంగం కలగకుండా పండుగలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కమ్యూనల్ సెన్సిటివ్ ప్రాంతాల్లో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి, ప్రజల సహకారం తీసుకోవాలని, ముఖ్యమైన మసీదులు, సున్నిత ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయాలని, అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా ఉంచి, ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, డ్రోన్ కెమెరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రజలకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. సంతలు, సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై వాహన తనిఖీలు నిర్వహించాలని, సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని చట్టపరమైన మార్గదర్శకాలను అమలు చేయాలని, పండుగ ప్రశాంతంగా జరిగేలా బందోబస్తును ఏర్పాటు చేస్తుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. గోవధ, పశువుల అక్రమ రవాణా పై ఏదైనా సమాచారమును పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ -9121102266, 9121102242, డయల్ -112/100, నోడల్ ఆఫీసర్ ఫోన్ నెంబర్:9121102116 తెలియచేయాలి. సమాచారం ఇచ్చిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

నేటిపత్రిక PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# వైవీబీ రాజేంద్రప్రసాద్‌కు పంచాయతీ ఛాంబర్ నాయకుల శుభాకాంక్షలు




(ప్రజా సీమ) :మే 26( ఉయ్యూరు): తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులైన వైవీబీ రాజేంద్రప్రసాద్ ను ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ పంచాయతీ ఛాంబర్ నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విషయాన్ని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ ఛాంబర్ నాయకులు మాట్లాడుతూ, తమ నాయకుడు రాజేంద్రప్రసాద్ ని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు సర్పంచుల సంఘాల తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మంత్రి నారా లోకేష్ బాబు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే రాజేంద్రప్రసాద్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రప్రసాద్ క్రమశిక్షణకు, నిబద్ధతకు ప్రతీక అని కొనియాడిన నాయకులు, ఆయన నాయకత్వంలో స్థానిక ప్రభుత్వాల బలోపేతానికి, గ్రామాల అభివృద్ధికి, గ్రామీణ ప్రజల సంక్షేమానికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరిన్ని వేల కోట్ల రూపాయల నిధులను తీసుకురావడానికి రాజీలేని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిరు ప్రతాపరెడ్డి దంపతులు, కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి దంపతులు, కడప జిల్లా జడ్పీటీసీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనెపు రామకృష్ణ నాయుడు దంపతులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చుక్క ధనుంజయ్ యాదవ్ దంపతులు, తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి సిద్ధార్థతో పాటు మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాలకు చెందిన తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



(ప్రజా సీమ)మచిలీపట్నం: మే 26 : రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జి జయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో ప్రధానంగా రీ సర్వే, మ్యుటేషన్లు, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, రీ సర్వే సేవలపై సానుకూల ప్రజా దృక్పథం తదితర అంశాలపై మాట్లాడారు. ఆయా అంశాలకు సంబంధించిన పురోగతిని సీసీఎల్ఏ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ వివరించారు. ఒకవైపు రీ సర్వే, మరోవైపు ప్రత్యేక ఇంటెన్సివ్ ఓటర్ల జాబితా సవరణలో (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -- ఎస్ఐఆర్) కీలకమైన గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వో), గ్రామ సర్వేయర్లను సమన్వయం చేసుకుంటూ ఆయా పనులను పూర్తి చేసుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ పాల్గొనగా, ఆయనతోపాటు బందరు ఆర్డిఓ కే సాంబశివరావు, సర్వే ఏడి కే లక్ష్మణరావు, కలెక్టరేట్ ఏవో రాధిక, భూ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# 22ఏ భూ సమస్యల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం : కలెక్టర్



ఏలూరు, (ప్రజా సీమ): ఏలూరు జిల్లాలో 22ఏ భూ సమస్యల కింద అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి.జయలక్ష్మి కి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి 22ఏ భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రెవిన్యూ రికార్డుల డిజిటలైజేషన్, ఐవిఆర్ఎస్ సర్వే , తదితర అంశాలపై సిసిఎల్ఏ జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, రెవిన్యూ అధికారులతో మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ 22ఏ భూ సమస్యల పరిష్కారంలో నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించి ఉన్న మార్గదర్శకాలను, కాలానుగుణంగా జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలను పరిష్కరించాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి మే నెలలో నిర్దేశించిన మేర పంపిణీ చేయాలనీ, జూన్, నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాలకు సంబంధించి రైతుల వివరాలు, విస్తీర్ణం, తదితర అంశాలపై సమాచారం సిద్ధం చేసుకుని, పట్టాదార్ పాస్ పుస్తకాల ప్రచురణకు ముందు వివరాలను సరిచూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మే నెలలో 7701 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ లక్ష్యానికి గాను, 7701 కు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేసి నూరు శాతం లక్ష్యాలను సాధించామన్నారు.

# రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ డా., ఎస్. వెంకటేశ్వర్**




తిరుపతి,(ప్రజా సీమ) మే 26 : రైల్వే ప్రాజెక్ట్ పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులుతో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పి డి లు, రైల్వే ప్రాజెక్టు అధికారి వామన మూర్తి, సదరన్ రైల్వే అధికారి శశిభూషన్,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, , ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, తిరుపతి - కాట్పడి అర్కోనం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి,శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, శివప్రసాద్, భార్గవి భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంతృప్తి మేరకు పని చేయడమే అధికారుల లక్ష్యం

**జిల్లా కలెక్టర్ విజయ సునీత**





మార్కాపురం, (ప్రజా సీమ) మే 26 : ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సంతృప్తి మేరకు పూర్తిస్థాయిలో పనిచేయడమే అధికారుల లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో పెన్షన్స్, ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పై జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ పంపిణీలో నిర్లక్ష్యం వహించ కుండా జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇవ్వడం లేదని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. అదేవిధంగా లబ్ధిదా రులు ప్రతినెల కచ్చితంగా పెన్షన్ తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు .

ఐ.వీ.ఆర్.ఎస్ సర్వే లో సైతం కొంత వెనుకబాటు కనబడు తుందని దాన్ని సరి చేసుకో వాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ పై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించా లని అధికారులను ఆదేశించారు. వచ్చే నెల రోజుల్లో ఈ రెండు అంశాల్లో పని తీరు మెరుగు పరచుకుని ముందు కు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, డీ.ఆర్ డీ.ఏ ఇన్ చార్జి పీడీ నీలకంఠారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ విద్యార్థులకు మే 21 నుండి 31 వరకు ఏ టి సి 4 వ క్యాంప్

**- ఎన్‌సీసీ విద్యార్థులు దేశానికి గొప్ప ఆస్తి కావాలి - ఎన్‌సీసీ కెడేట్లు క్రమశిక్షణ, సేవాభావం, లక్ష్యసాధనతో ముందుకు సాగాలి - ఉన్నతమైన కలలు కనండి... వాటిని సాధించే వరకు కృషి చేయండి- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి, మే 26 : ఎన్‌సీసీ విద్యార్థులు క్రమశిక్షణ, సేవాభావం, ఆత్మవిశ్వాసంతో దేశానికి గొప్ప ఆస్తి కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఎన్‌సీసీ గర్ల్స్ బెటాలియన్‌లో నిర్వహించిన ఏటిసి 4 వ క్యాంప్ కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అనూజ్ వాద్వా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఎన్‌సీసీ విద్యార్థులకు మే 21 నుండి 31 వరకు ఏటిసి 4వ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంప్ లో ఆంధ్రప్రదేశ్ లోని 5 జిల్లాలకు సంబంధించి దాదాపు 600 మంది ఎన్ సి సి విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. ఎన్‌సీసీ గర్ల్స్ బెటాలియన్ క్యాంపస్‌కు రావడం ఆనందంగా ఉందని, రాష్ట్రంలోనే ఉత్తమ క్యాంపస్‌లలో ఒకటిగా ఈ క్యాంపస్ ను తీర్చిదిద్దేందుకు నిర్వాహకులు ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు. తాను కూడా పాఠశాల దశలో ఎన్‌సీసీలో చేరానని, మొదట యూనిఫామ్ ఆకర్షణతో చేరినా, తర్వాత ఎన్‌సీసీ అసలు లక్ష్యం ఏమిటో అర్థమైందన్నారు. ఎన్‌సీసీ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ఎన్‌సీసీ కేవలం సర్టిఫికెట్ల కోసం మాత్రమే కాదని, దేశానికి అవసరమైన సమయంలో ముందుండి సేవ చేయాలనే భావనను పెంచుతుందని పేర్కొన్నారు. వరదలు, భూకంపాలు, విపత్తులు, వీఐపీ పర్యటనలు వంటి సందర్భాల్లో ఎన్‌సీసీ కేడెట్లు ముందుండి సేవలందిస్తారని తెలిపారు. ఎన్‌సీసీ చేరడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుందని, కెరీర్ పరంగా అదనపు అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. ఎన్‌సీసీ చేసిన తర్వాత విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధనపై దృష్టి, నాయకత్వ లక్షణాలు మరింత పెరుగుతాయన్నారు. “సర్వీస్ టు నేషన్, సర్వీస్ టు హ్యూమానిటీ” అనే భావన ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు సమాజంలోని అత్యంత పేదవారికి ఉపయోగపడే పనులు చేయాలనే దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే తమ భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. “ఎయిమ్ లేకపోతే జీవితంలో దిశ ఉండదు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ఆరోగ్యం

## అరటి తొక్కను పారేస్తున్నారా? ఈ అద్భుత ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదలరు!



పేదవాడి అమృతంగా అరటిపండును చెబుతారు. తక్కువ ధరలో అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉండే అరటిపండు మన ఆరోగ్యానికి చేసే మేలు గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే సాఫధారణంగా మనం అరటికాయను తినేసి దాని తొక్కను పడేస్తుంటాం. దాదాపు అందరూ చేసే పనే ఇది. కానీ, మీరు పనికిరానిదిగా భావించి పారేస్తున్న ఆ తొక్కలో ఎన్నో ఆరోగ్య రహస్యాలు, సౌందర్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని మీకు తెలుసా? ఆయుర్వేదం నుంచి ఆధునిక శాస్త్రవేత్తల వరకు అరటి తొక్కలోని ఔషధ గుణాలను గుర్తించారు. పోషకాల గని అరటి తొక్క అరటి తొక్క ఒక పోషకాల గని. ఇందులో ఫైబర్, పొటాషియం, విటమిన్ %దీ%6, విటమిన్ %జ%, మెగ్నీషియం, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిసి మన శరీరాన్ని ఒక కవచంలా కాపాడతాయి. జీర్ణవ్యవస్థను పటిష్టం చేయడం నుంచి రక్తపోటుని అదుపులో ఉంచడం, రోగనిరోధక శక్తిని పెంచడం దాకా అరటి తొక్క కీలక పాత్ర పోషిస్తుంది.

ఆరోగ్యానికి అండగా గుండెకు రక్షణ: అరటి తొక్కలో ఉండే కరిగే ఫైబర్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (%ాణూ%) లెవల్స్ ను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. మీ గుండె పదికాలాల పాటు పదిలంగా ఉండాలంటే అరటి తొక్కను మీ ఆహారంలో చేర్చుకోవడం గురించి ఆలోచించవచ్చు. షుగర్ పేషెంట్లకు వరం: అరటి తొక్కలోని ఫైబర్, రక్తంలోకి చక్కెర శోషణ ప్రక్రియను నెమ్మదింపజేస్తుంది. ఇది రక్తంలో షుగర్ లెవల్స్ సడెన్ గా పెరగకుండా నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది షుగర్ పేషెంట్లకు చాలా ప్రయోజనకరం. బరువు తగ్గడంలో సహాయం: బరువు తగ్గాలనుకునే వారికి అరటి తొక్క మేలు చేస్తుంది. ఇందులో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కలిగిస్తుంది. ఇది అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది, జీవక్రియ రేటును పెంచి, శరీరంలో కొవ్వు కరిగే ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

అందాన్ని ఇనుమడింపజేస్తుంది కేవలం ఆరోగ్యానికే కాదు మీ అందాన్ని రెట్టింపు చేయడంలో కూడా అరటి తొక్క ముందుంటుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మానికి, జుట్టుకు అద్భుతంగా పనిచేస్తాయి. అరటి తొక్క లోపలి భాగాన్ని ముఖంపై సున్నితంగా రుద్దడం వల్ల మొటిమలు, మచ్చలు, నల్లటి వలయాలు తగ్గుముఖం పడతాయి. తొక్కను మెత్తగా పేస్ట్ చేసి జుట్టుకు పట్టిస్తే చుండ్రు సమస్య దూరమై, జుట్టు రాలడం కూడా తగ్గుతుంది. ఎలా తినాలి? అయితే అరటి తొక్కను నేరుగా తినకూడదు. దానిపై పురుగుమందుల అవశేషాలు, మైనపు పూతలు ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి ఉపయోగించే ముందు తొక్కను గోరువెచ్చని ఉప్పు నీటిలో శుభ్రంగా కడగాలి. తర్వాత కొన్ని నిమిషాల పాటు ఉడికించడం లేదా ఆవిరిపై ఉంచడం వల్ల అది మెత్తబడి, చేదుదనం తగ్గుతుంది. ఈ ఉడికించిన తొక్కను మీరు స్మూతీలలో, కూరలలో, చట్నీలలో లేదా టీ రూపంలో కూడా తీసుకోవచ్చు.

## నవరాత్రి స్పెషల్..10 నిమిషాల్లో అమ్మవారికి ప్రీతికరమైన బాదం మఖానా ఖీర్..

ఈ ఏడాది అక్టోబర్ 2న దసరా పండుగను సెలబ్రేట్ చేసుకుంటారు. దసరా పండుగలో మొదటి తొమ్మిది రోజులను నవరాత్రులు అంటారు. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను (శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి) అలంకరించి పూజిస్తారు. ఈ ఏడాది దేవీ శరన్నవరాత్రులు ఎంతో శుభప్రదమైన రోజుల్లో ప్రారంభం కానున్నాయి. శరన్నవరాత్రులు 22 సెప్టెంబర్ 2025, సోమవారం నుంచి ప్రారంభమై.. 30 సెప్టెంబర్ 2025, మంగళవారం వరకు జరుగుతాయి. శరన్నవరాత్రి ఉత్సవాల శోభ దేశమంతటా వెల్లివిరుస్తోంది. తొమ్మిది రోజుల పాటు దుర్గామాతను నవ రూపాల్లో ఆరాధిస్తూ, ప్రతి ఇల్లూ భక్తిశ్రద్ధలతో నిండిపోతుంది. ఈ పవిత్రమైన రోజుల్లో ఉపవాస దీక్ష చేపట్టడం ఒక ముఖ్యమైన సంప్రదాయం. అయితే ఉపవాసం అంటే కేవలం ఆహారం మానెయ్యడమే కాదు, అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించి, వాటిని ప్రసాదంగా స్వీకరించడం కూడా అందులో భాగమే. ఉపవాస సమయంలో ఏం తినాలి, అమ్మవారికి తేలికగా ఏం నైవేద్యం పెట్టాలి అని ఆలోచిస్తున్నారా? అయితే బాదం మఖానా ఖీర్ చేయండి. ఇది కేవలం 10-15 నిమిషాల్లో సిద్ధమైపోతుంది. ఇది దుర్గాదేవికి అత్యంత ప్రీతికరమైన నైవేద్యాలలో ఒకటిగా భావిస్తారు. ఈ ఖీర్ రుచికి అమోఘంగా ఉండటమే కాకుండా, ఉపవాస సమయంలో శరీరానికి కావలసిన శక్తిని కూడా అందిస్తుంది. బాదం మఖానా ఖీర్ ఎలా చేసుకోవాలో ఇక్కడ చూడండి.



కావాల్సిన పదార్థాలు -పాలు (చిక్కటివి) - అర లీటరు -తామర గింజలు (మఖానా) - ఒక కప్పు -బాదం పప్పులు - 15-20 -నెయ్యి - ఒక టేబుల్ స్పూన్ -పంచదార - మీ రుచికి సరిపడా - కుంకుమ పువ్వు - చిటికెడు -యాలకుల పొడి - అర టీస్పూన్.

తయారీ విధానం -ముందుగా మందపాటి అడుగున్న బాండీలిలో నెయ్యి వేసి వేడిచేయాలి. నెయ్యి కరిగాక మఖానా, బాదం పప్పులు వేసి అవి బంగారు వర్ణంలోకి మారి, కమ్మటి వాసన వచ్చేవరకు సన్నని మంటపై వేయించుకోవాలి. వాటిని ఒక ప్లేట్‌లోకి తీసుకుని చల్లారనివ్వాలి. -ఇప్పుడు అదే బాండీలిలో పాలు పోసి అందులో కుంకుమపువ్వు రేకులు వేసి మరిగించాలి. పాలు ఒక పొంగు వచ్చాక, మంట

### తెలుగు వంటలు

తగ్గించి, అడుగంటకుండా గరిటెతో కలుపుతూ ఉండాలి. పాలు కొద్దిగా చిక్కబడుతున్నప్పుడు, అందులో పంచదార వేసి పూర్తిగా కరిగే వరకు కలపాలి. తర్వాత వేయించి పెట్టుకున్న మఖానా, బాదం పలుకులను పాలలో వేయాలి. మఖానా మెత్తబడి, పాలు మరింత చిక్కగా అయ్యేంత వరకు సుమారు 5-7 నిమిషాలు ఉడికించాలి. చివరగా యాలకుల పొడి వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేయాలి. అంతే నోరూరించే వేడివేడి బాదం మఖానా ఖీర్ రెడీ. దీనిపై సన్నగా తరిగినబాదం,పిస్తా పలుకుల తో అలంకరించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించండి. -ఈ ఖీర్ ను వేడిగా లేదా చల్లగా ఎలా తీసుకున్నా అద్భుతంగా ఉంటుంది.

## నోరూరించే వైట్ మటన్ కుర్మా.. పూరీ,చపాతీలోకి అబ్బో కేక అంతే..



వీకెండ్ వస్తే చాలు చాలా ఇళ్లలో మటన్ ఘుమఘుమలు మొదలవుతాయి. అయితే ఎప్పుడూ చేసుకునే రొటీన్ మటన్ కూరతో విసుగొచ్చిందా? ఈసారి మీ రుచిని ఒక మెట్టు పైకి తీసుకెళ్లే సరికొత్త వంటకాన్ని ప్రయత్నించాలనుకుంటున్నారా? అయితే రెస్టారెంట్ స్టైల్ లో ఉండే వైట్ మటన్ కుర్మా ఓ సారి ట్రై చేసి చూడండి. మసాలాలు, జీడిపప్పు, బాదంల క్రీమీ టెక్స్చర్ తో, మృదువుగా ఉడికిన మటన్ ముక్కలతో ఈ కుర్మా రుచి అమోఘం. దీని తయారీ కూడా చాలా సులభం. వేడివేడి నాన్ లు, చపాతీలు, పుల్కాలు,పూరీ, బిర్యానీతో దీనిని తింటుంటే ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిది. రెస్టారెంట్ స్టైల్ లో వైట్ మటన్ కుర్మా ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

**కావలసిన పదార్థాలు మటన్ ఉడికించడానికి: -మటన్:** అర కిలో -అనాసపువ్వు: 1 -దాల్చిన చెక్క: 1 అంగుళం ముక్క -జాపత్రి: కొద్దిగా -పచ్చిమిర్చి: 1 -అల్లం వెల్లుల్లి పేస్ట్: అర టేబుల్ స్పూన్ -నీరు: తగినంత మసాలా పేస్ట్ కోసం: -నూనె: 3 టేబుల్ స్పూన్లు -ఉల్లిపాయలు: 2 -జీడిపప్పు: 20 -బాదం: 10 -ధనియాల పొడి: పావు టేబుల్ స్పూన్ -పచ్చిమిర్చి: 2 -పాలు: 100 మి.లీ -గట్టి పెరుగు: 2 టేబుల్ స్పూన్లు కుర్మా తయారీకి: -: 3 టేబుల్ స్పూన్లు -బిర్యానీ ఆకులు: 2 -దాల్చిన చెక్క: 2 చిన్న ముక్కలు -లవంగాలు: 5 -కసూరి మేతి: కొద్దిగా -అల్లం వెల్లుల్లి పేస్ట్: 1 టేబుల్ స్పూన్ -గట్టి పెరుగు: 100 మి.లీ -పాలు: 100 మి.లీ -మిరియాల పొడి: అర టేబుల్ స్పూన్ -నిమ్మరసం: సగం చెక్క -ఉప్పు: రుచికి సరిపడా -కొత్తిమీర, పుదీనా: కొద్దిగా (సన్నగా తరిగినవి).

తయారీ విధానం -ముందుగా శుభ్రం చేసుకున్న మటన్ ను ప్రెషర్ కుక్కర్ లో వేయండి. అందులోనే అనాసపువ్వు, దాల్చిన చెక్క, జాపత్రి, పచ్చిమిర్చి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ముక్కలు మునిగే వరకు నీరు పోసి 8-10 విజిల్స్ వచ్చేదాకా ఉడికించి పక్కన పెట్టుకోండి. -ఇప్పుడు మసాలా పేస్ట్ కోసం బాండీలో నూనె వేడి చేసి ఉల్లిపాయ ముక్కలు వేసి అవి బంగారు రంగులోకి మారే వరకు వేయించి, చల్లారనివ్వండి.-చల్లారిన ఉల్లిపాయలను మిక్సీ జార్ లో వేసి, జీడిపప్పు, బాదం, ధనియాల పొడి, పచ్చిమిర్చి, పాలు, పెరుగు వేసి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోండి. -ఇప్పుడు కుర్మా కోసం మరో మందపాటి గిన్నెలో నూనె వేడి చేసి బిర్యానీ ఆకులు, దాల్చిన చెక్క, లవంగాలు వేసి చిటపటలాడనివ్వండి. కసూరి మేతిని కూడా నలిపి వేసి వేయించండి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించి 100 మి.లీ పెరుగు వేసి నూనె పైకి తేలేదాకా కలపండి. -ఇప్పుడు ఉడికించిన మటన్ ను నీళ్లతో సహా అందులో వేసి గ్రైండ్ చేసుకున్న మసాలా పేస్ట్, మిగిలిన పాలు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపాలి. -గిన్నెపై మూత పెట్టి సన్నని మంట మీద 15-20 నిమిషాలు లేదా గ్రేవీ చిక్కబడి నూనె పైకి తేలే వరకు ఉడికించండి. -చివరగా మిరియాల పొడి, తరిగిన కొత్తిమీర, పుదీనా, నిమ్మరసం వేసి బాగా కలిపి స్టవ్ ఆఫ్ చేయండి. అంతే నోరూరించే క్రీమీ వైట్ మటన్ కుర్మా రెడీ.

## ఉడుపి హొటల్ స్పెషల్..కమ్మనైన,కారమైన తన్నీ చట్నీ.. ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే



రోజూ ఉదయాన్నే చేసే ఇడ్లీకి ఎప్పుడూ ఒకేరకమైన కొబ్బరి చట్నీ చేసి విసుగు చెందారా? మీ కుటుంబ సభ్యులు కూడా కొత్త రుచి కోసం ఎదురుచూస్తున్నారా? అయితే ఈసారి మీ వంటగదిలో ఓ చిన్న మ్యాజిక్ చేసి, కర్ణాటకలోని ప్రసిద్ధ ఉడుపి హొటళ్లలో వడ్డించే అసలైన తన్నీ చట్నీని ప్రయత్నించండి. దీనిని నీరు చట్నీ అని మనం పిలుస్తుంటాం.

తన్నీ అంటే నీళ్లు. పేరుకు తగ్గట్టే ఈ చట్నీ కాస్త పల్చగా, కమ్మటి కొబ్బరి రుచితో, పచ్చిమిర్చి ఘాటుతో, నోరూరించే తాళింపు సువాసనతో అద్భుతంగా ఉంటుంది. ఈ చట్నీ ఒక్కసారి రుచి చూశారంటే మామూలుగా తినే ఇడ్లీల కన్నా కచ్చితంగా రెండు ఎక్కువ తింటారు. అంతటి రుచి దీని సొంతం. ఆ ఘుమఘుమలాడే చట్నీ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు నూనె - 1 టేబుల్ స్పూన్ పచ్చిమిర్చి - 6 (మీ కారానికి తగినట్టు) కరివేపాకు - ఒక రెమ్మ జీడిపప్పు - 2 టేబుల్ స్పూన్లు వేరుశనగపప్పు - 2 టేబుల్ స్పూన్లు పచ్చి కొబ్బరి తురుము - అర కప్పు అల్లం - అర అంగుళం ముక్క చింతపండు - చిన్న నిమ్మకాయంత ఉప్పు - రుచికి సరిపడా కొత్తిమీర - కొద్దిగా నీరు - అవసరమైనంత తాళింపు కోసం: కొబ్బరి నూనె - 2 టేబుల్ స్పూన్లు ఆవాలు - 1 టీస్పూన్ మినప్పప్పు - 1 టీస్పూన్ జీలకర్ర - పావు టీస్పూన్ కరివేపాకు - ఒక రెమ్మ ఎండు మిర్చి - 1.

తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద బాండీ పెట్టి నూనె వేసి వేడి చేయండి. నూనె వేడెక్కాక పచ్చిమిర్చి, కరివేపాకు వేసి చిటపటలాడే వరకు వేయించాలి.-ఇప్పుడు అందులోనే జీడిపప్పు, వేరుశనగపప్పు వేసి మంచి సువాసన వస్తూ దోరగా బంగారు రంగులోకి మారే వరకు వేయించి, స్టవ్ ఆపి చల్లారనివ్వాలి. -చల్లారిన ఈ మిశ్రమాన్ని ఒక మిక్సీ జార్ లోకి తీసుకోండి. దానికి పచ్చి కొబ్బరి తురుము, అల్లం ముక్క, చింతపండు, రుచికి సరిపడా ఉప్పు, తాజా కొత్తిమీర జోడించండి. కొద్దిగా నీళ్లు పోసి మెత్తని ముద్దలా రుబ్బుకోవాలి. -ఇప్పుడు ఈ రుబ్బిన చట్నీని ఒక గిన్నెలోకి మార్చి సుమారు ఒక కప్పు నీళ్లు పోసి బాగా కలపాలి. ఈ చట్నీ ప్రత్యేకతే దాని పల్చటిదనం, కాబట్టి జారుగా ఉండేలా చూసుకోండి.

-చివరిగా తాళింపు కోసం చిన్న పాన్ లో కొబ్బరి నూనె వేడి చేసి ఆవాలు, మినప్పప్పు, జీలకర్ర వేసి చిటపటలాడనివ్వండి. ఆ తర్వాత ఎండుమిర్చి, కరివేపాకు వేసి వేయించి, ఈ ఘుమఘుమలాడే తాళింపును చట్నీపై వేసి కలపండి. అంతే కమ్మనైన, కారమైన ఉడుపి హొటల్ స్టైల్ తన్నీ చట్నీ రెడీ.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక



# సినిమా న్యూస్



## కేరళ ట్రెడిషనల్ లుక్ లో దర్శనమిచ్చిన మీనాక్షి!

మీనాక్షి చౌదరి.. కుర్రకారు క్రష్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ చిన్నది.. ఈ మధ్యకాలంలో ఒకవైపు వరుస అవకాశాలు అందుకుంటూనే.. మరొకవైపు సోషల్ మీడియా వేదికగా అభిమానులను అలరిస్తోంది. 1996 మార్చి 5న పంచ్ కులా హర్యానాలో జన్మించిన ఈమె.. పంజాబ్ లోని నేషనల్ డెంటల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ లో డెంటల్ సర్జరీ కోర్సు పూర్తి చేసింది. ఇక తర్వాత నటనరంగం వైపు ఆసక్తితో మొదట మోడల్ గా మారింది. అలా మయన్మార్ - యాంగోన్ లో జరిగిన మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018 అందాల పోటీలలో పాల్గొని మొదటి రన్నరప్ గా నిలిచిన ఈమె..ఆ తర్వాత ఫెమినా మిస్ ఇండియా 2018లో మిస్ గ్రాండ్ కిరీటాన్ని దక్కించుకొని.. అదే ఏడాది మిస్ ఇండియా పేజెంట్ టైటిల్ ని కూడా దక్కించుకుంది. మోడల్ గా తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటున్న సమయంలోనే.. 2019 లో హిందీ సినిమా అప్ స్టార్ట్ లు అనే చిత్రంలో హీరో స్నేహితురాలి పాత్ర ద్వారా వెండితెరకు పరిచయమైన ఈమె.. 2021లో అక్కినేని హీరో సుశాంత్ ప్రధాన పాత్రలో ఎస్ దర్శన్ దర్శకత్వం వహించిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరిని ఆకట్టుకున్న ఈమెకు మాత్రం గుర్తింపు వచ్చింది హిట్ : ది సెకండ్ కేస్ మూవీ అనే చెప్పాలి. ఇక ఈ సినిమాలో అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె 2024 లో గుంటూరు కారం సినిమాతో సంక్రాంతి బరిలో నిలిచి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అదే ఏడాది లక్కీ భాస్కర్ సినిమాలో నటించి మరో విజయాన్ని అందుకున్న ఈమె.. ఆ తర్వాత వరుసగా మట్కా, మెకానిక్ రాఖీ , సంక్రాంతికి వస్తున్నాం వంటి చిత్రాలు చేసి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ ఏడాది అనగనగా ఒక రాజు సినిమాతో మరో సంక్రాంతి బ్లాక్ బస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకొని సంక్రాంతి హీరోయిన్గా పేరు దక్కించుకుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం కార్తీక్ దండు దర్శకత్వంలో నాగచైతన్యతో వృషకర్మ సినిమాలో నటిస్తున్న మీనాక్షి.. అలాగే మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట మల్లిడి కాంబినేషన్లో వస్తున్న విశ్వంభర సినిమాలో నటిస్తోంది. అలాగే కార్తీ 30 మూవీ తో పాటు ఫోర్స్ 3 అనే హిందీ చిత్రంలో కూడా నటిస్తోంది.



ఇలా ఒకవైపు వరుస సినిమాలలో నటిస్తూ బిజీగా ఉన్న ఈమె మరొకవైపు ఇన్స్టాగ్రామ్ వేదికగా అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఈ క్రమంలోనే తాజాగా క్లాసిక్ కేరళ కసవు చీర ధరించి ట్రెడిషనల్ లుక్ లో మరింత అందంగా ఆకట్టుకుంది. లేత తెలుపు/ క్రీమ్ కలర్ కాటన్ బేస్ కి మెరిసే గోల్డెన్ జరీ అంచు జతచేసిన చీరను కట్టుకొని చాలా సాంప్రదాయంగా కనిపించింది . ఆకుపచ్చ రంగు కలిగిన ఆఫ్ బ్లౌజును ధరించిన ఈమె.. ఈ ట్రెడిషనల్ లుక్ లో అభిమానులను మరింత గా ఆకట్టుకుంది. మొత్తానికి అయితే కేరళ ట్రెడిషనల్ లుక్ లో మీనాక్షి ఒదిగిపోయింది అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. పైగా మీనాక్షి ఈ ఫోటోలకు క్యాప్షన్ గా "ట్రెండ్ కి తగ్గట్టు వెళ్తున్నాను" అంటూ కామెంట్లు చేసింది.

## చీరకట్టులో సీత అందాలు.. నాకోసమే డిజైన్ చేశారేమో అంటూ!



నాటితరం ఆడియన్స్ లో టాలీవుడ్ జానకమ్మ అంటే అంజలీదేవి గుర్తొచ్చినట్టు.. నేటితరం యువతకు టాలీవుడ్ సీత అంటే వెంటనే గుర్తొచ్చే పేరు మృణాల్ ఠాకూర్.. హను రాఘవపూడి దర్శక త్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా నేరుగా తెలుగులో చేసిన సీతారామం సినిమాలో సీతామహాలక్ష్మి పాత్రలో నటించి ఒదిగిపోయింది. కట్టుబొట్టు అచ్చు మన ఇంటి అమ్మాయిలా కనిపించి అందరి హృదయాలను దోచుకుంది . ఒక్క సినిమాతో ఓవర్ నైట్ లోనే పాన్ ఇండియా సెలబ్రిటీ అయిపోయిన ఈమె.. కుర్రకారు క్రష్ గా మారిపోయింది. ముఖ్యంగా ఈ సినిమా విడుదలైన సమయంలో చాలామంది అబ్బాయిలు తమ కాబోయే అమ్మాయి ఇలాగే ఉండాలని కోరుకున్న రోజులు కూడా ఉన్నాయి. అలా ఒక్క సినిమాతో ఒక్క పాత్రతో అందరి హృదయాలను దోచుకుంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ.. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్ అని తేడా లేకుండా వరుసగా సినిమాలలో నటిస్తూనే మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ మరింత బిజీగా మారిపోయింది. ఈ క్రమంలోనే తాజాగా మరో ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది .ఇన్స్టాగ్రామ్ వేదికగా హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన చీర కట్టుకొని వయ్యారంగా ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రముఖ డిజైనర్ అర్పిత మెహతా డిజైన్ చేసిన లేత ఆకుపచ్చ రంగు ఎంబ్రాయిడరీ చీర ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్లో అదే ఎంబ్రాయిడరీతో డిజైన్ చేసిన బ్లౌజు ధరించి తన అవుట్ ఫిట్ తో తన లుక్ ను ఫుల్ ఫీల్ చేసుకుంది. ట్రైబ్ అమ్రపాలి జువెలరీతో తన స్టైల్ ను మరింత పెంచుకున్న ఈమె ను ఇంత అందంగా మార్చింది మాత్రం స్నేహల్ అనే చెప్పాలి. ఇక ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ దీపాలి డియోకర్ నేతృత్వంలో తన జుట్టును మరింత అందంగా తీర్చిదిద్దుకున్న ఈమెకి మిస్ బ్లెండర్ మేకప్ అద్దింది. అలా మొత్తానికైతే మృనాల్ ఠాకూర్ లేటెస్ట్ ఔట్ ఫిట్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా రేడియంట్ స్కిన్ తగ్గట్టు ఎలిగేంట్ లుక్ ప్రేక్షకులను విపరీతంగా మెప్పిస్తుంది. పైగా ఈ ఫోటోల కింద క్యాప్షన్ గా ఈ అద్భుతమైన చీరను నాకోసమే డిజైన్ చేశారు అంటూ క్యాప్షన్ జోడించింది..మృణాల్ ఠాకూర్ విషయానికి వస్తే.. 2012లో ముజ్సే కుచ్ కేహేతి అనే హిందీ సీరియల్ ద్వారా నటన రంగంలోకి అడుగుపెట్టిన ఈమె.. 2014లో విట్టి దండు అనే మరాఠీ చిత్రం ద్వారా నటిగా ఇండస్ట్రీకి పరిచయమైంది. ఇక తర్వాత హిందీ , తెలుగు సినిమాలలో నటించడం మొదలుపెట్టింది. సీతారామం సినిమా తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ చిత్రాలలో నటించిన మృణాల్..

## ఒకే ఫ్రేమ్ లో గ్లోబల్ బ్యూటీ క్వీన్స్!




అగ్ర నటీనటులు ఒకే వేదికపైకి రావడం అభిమానుల్లో ప్రత్యేకమైన ఉత్సాహాన్ని నింపుతుంది. ముఖ్యంగా గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటీమణులు స్థానిక స్టార్ల కుటుంబాలతో ఆత్మీయంగా గడపడం అనేది సోషల్ మీడియా యుగంలో సరికొత్త చర్చలకు దారితీస్తోంది. ఇలాంటి పరిణామాలు వృత్తిపరంగానే పరిమితం కాకుండా పరిశ్రమల మధ్య ఉండే సాన్నిహిత్యాన్ని.. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ప్రతిబింబిస్తాయి. ఇటీవల హైదరాబాద్ వేదికగా జరిగిన ఓ ఆసక్తికర సంఘటన ఇందుకు చక్కటి ఉదాహరణ. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నటి ప్రియాంక చోప్రా, సూపర్ స్టార్ మహేష్ కుటుంబంతో కలిసి సమయాన్ని గడిపడం ఇంట్రెస్టింగ్. నగరంలోని ప్రముఖ మల్టీప్లెక్స్ ఏఎంబీ సినిమాస్ సందర్శన సందర్భంగా మహేష్ సతీమణి నమ్రతా శిరోద్కర్, కుమార్తె సితార ఘట్టమనేనిలతో కలిసి ప్రియాంక సందడి చేశారు. వీరంతా కలిసి దిగిన ఫోటోలు సామాజిక మాధ్యమాలలో వైరల్ తో అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ భేటీ వెనుక మరో ఆసక్తికరమైన కోణం కూడా ఉంది. ప్రియాంక చోప్రా - నమ్రతా శిరోద్కర్ సినిమా రంగంలోకి అడుగుపెట్టక ముందే అంతర్జాతీయ బ్యూటీ పోటీల వేదికలపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన వారే. దశాబ్దాల క్రితం మోడలింగ్ రంగంలో రాణించారు. అనంతరం సినిమా అనే ప్రపంచంలో తమదైన ముద్ర వేసారు. అయితే నటిగా పీసీ అంతర్జాతీయ స్థాయికి చేరుకోగా నమ్రత మాత్రం ఇల్లాలుగా మారి మహేష్ ఇంటి బాధ్యతలు చూసుకున్నారు. చాలా కాలం తర్వాత ఇద్దరు ఒకే ఫ్రేమ్లో కనిపించడం.. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇది చూసిన నెటిజన్లు వీరికిగ్లోబల్ బ్యూటీ క్వీన్స్ అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇద్దరు కలిసిన వేళ ముంబై ముచ్చట్లు పెట్టుకుని ఉంటారు. కెరీర్ ఆరంభంలో ఎలా ఉన్నాం? ఇప్పుడెలా ఉన్నాం? జీవితంలో ఎలాంటి మార్పులొచ్చాయన్నది స్పష్టంగా కనిపిస్తోన్న వేళ ఆమాటలకు హద్దే ఉండదు. అయితే ప్రియాంక చోప్రా ఇంతలా హైదరాబాద్లో సమయం గడపడానికి గల ప్రధాన కారణం -వారణాసి- అన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ గర్వించదగ్గ దిగ్గర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న -వారణాసి- చిత్రంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. సూపర్ స్టార్ మహేష్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రంలో ప్రియాంక మందాకిని అనే విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్ర షూటింగ్ షెడ్యూల్ కోసం ఆమె నగరంలోనే ఉంటున్నారు. భారీ బడ్జెట్తో సైన్స్ ఫిక్షన్ - టైమ్-ట్రావెల్ అంశాలతో రూపొందుతున్న వారణాసి చిత్రంపై యావత్ భారత సినీ ప్రపంచంలో భారీ అంచనాలు నెలకొన్నాయి. -ఆర్ఆర్ఆర్- వంటి అంతర్జాతీయ విజయం తర్వాత రాజమౌళి రూపొందిస్తున్న ప్రాజెక్ట్ కావడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక ఆసక్తి ఉంది. ఇలాంటి ప్రతిష్టాత్మక చిత్రాలు విభిన్న భాషలకు చెందిన మేటి నటులను ఒకచోట చేర్చడమే కాకుండా భారతీయ సినిమా స్థాయిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు దోహదపడుతున్నాయి.

## గెటప్ తో షాకివ్వనున్న మాస్ మహారాజా

మాస్ మహారాజా రవితేజ మరోసారి తన డిఫరెంట్ స్క్రీన్ ప్రెజెన్స్తో ప్రేక్షకులను ఆశ్చర్యపరచేందుకు సిద్ధమవుతున్నారనే వార్త ఇప్పుడు టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. ఇప్పటికే ఎన్నో సినిమాల్లో విభిన్న గెటప్స్, ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్తో అభిమానులను అలరించిన రవితేజ, ఇప్పుడు ఇరుముడి సినిమాలో పూర్తిగా కొత్త లుక్లో కనిపించనున్నట్టు సమాచారం. ముఖ్యంగా ఈ సినిమాలో ఒక కీలకమైన ఎపిసోడ్లో ఆయన వృద్ధుడి పాత్రలో కనిపించబోతున్నారనే టాక్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. ఈ వార్త బయటకు రావడంతో సోషల్ మీడియాలో రవితేజ అభిమానులు భారీగా స్పందిస్తున్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma